**రాత్రి తరువాత ఉదయం వస్తుంది. ప్రతివాళ్లకు రోజులు గడచినకొద్దీ మృత్యువు అనేది దగ్గరకు వస్తూవుంటుంది. ప్రతిరోజూ మనిషి కాస్తకాస్త మృత్యువుకు సమీపంగా జరుగుతూ వుంటాడు.**

# వనిత ఆంతర్యం

వనితావని


## గట్టి రాజ్యలక్ష్మిరావ్

బయట వానచినుకులు పడసాగాయి. వనితకు చలి చలిగా అనిపించింది. కానీ అలానే కూర్చుండిపోయింది—లేవాలనిపించలేదు. వాన జల్లులు నునుపు వంటిమీద ముత్యాల్లా కనిపించాయి.

జల్లులు వరండాలో కూడా పడసాగాయి. అయినా వనిత శిలా విగ్రహంలా, అలానే కూర్చుండిపోయింది. భర్త శ్రీహరి గుర్తుకు వచ్చాడు. "వెధవ జాబ్! ప్రొద్దున్నే ఎనిమిది గంటలకల్లా ఆఫీస్‌కు వెళ్ళాలి. సాయంకాలం నాలుగు గంటల వరకు కూర్చుని పనిచేయాలి. మీ అందరిన్నీ పోషించటం కోసం. తిండిపెట్టడం కోసం నేను పనిచేయాలి. ఈ ఇంట్లో ఇక ఎవరికీ ఏం బాధ్యత లేనట్టుంది. అంతా నాకే పట్టినట్లు వుంది, ఈ సంసార బాధ్యత" అంటూ ఏదో ఏదో గొణుగుతూ చిరాకుపడుతూ వెళ్ళిపోయాడు శ్రీహరి. మనిషికి దాదాపు ఏభై ఏళ్ళు వస్తున్నా అదే చిరాకు, కోపం, చులకన.-ఏమీ మారలేదు.

తన ఆరోగ్యం, తన మందులు, భోజనం, తన పనులలో మాత్రం శ్రీహరికి అంతులేని శ్రద్ధ. ఆఫీసుకు వెళ్ళటానికి ముందు గంటైనా అద్దం ముందు ముస్తాబుకు కేటాయిస్తాడు. పౌడర్లు, క్రీములు రాసుకుని, సూటూ, టై వగైరాలు వేసుకుని సెంటు రాసుకుని అవసరమైనంతకన్నా ఎక్కువ మేకప్‌తోనే తయారవుతాడు. వనిత ఏదైనా సరదాగా మాట్లాడదామని ప్రయత్నం చేస్తే టయిం లేదు. అఫీసుకు ఆలస్యం అవుతోందని చిరాకు పడతాడు. వనిత మనసు నీరుకారిపోతూ వుంటుంది. పెళ్ళి అయిన క్రొత్తలో కాని, ఎప్పుడైనా వనిత కోసం కాని అలా సరదాగా తయారవటం ఏనాడూ లేదు. తను ఎప్పుడన్నా తలంటుకుని మంచి చీర కాని స్కర్టు కాని కట్టుకుని పెర్‌ఫ్యూము రాసుకుంటుంది. ఎంతో ఆశతో శ్రీహరి ఎంత బాగుంది డ్రెస్ అనో యీ హెయిర్ స్టయిల్ మ్యాచయిందనో, నప్పలేదనో అంటాడని సలహా ఇస్తాడని ఎదురు చూస్తుంది. ఆ మహానుభావుడు అసలు ఇంట్లో నా మనిషి నా భార్య అనేది వున్నదని కూడా గుర్తించినట్లుగా కనపడడు. ఏదో బాధ్యత వుంది. అది చూడకపోతే నలుగురిలో పేరువుండదని తిండికి, బట్టకి లోటులేకుండా మాత్రం చూస్తాడు. ఇంతటితో జీవితం చాలా? భార్యా భర్తలలో అన్యోన్యత అవసరం లేదా? మనసు వుండటం తప్పా- మమతను కోరుకోవటం నేరమా?

వనితకు ఏమీ చేయాలని అనిపించలేదు.




మనసు ఎంతో గాయపడి, నీరుకారి అలా వాలుకుర్చీలో చతికలపడి కూర్చుండిపోయింది. శ్రీహరి మనసు మంచిదే. దురలవాట్లు లేకపోవచ్చు. అయితే చెడ్డ కోపం, విపరీతం అయిన తామసం. ఆ వేడిలో ఏం అనేదీ తెలియదు. చేతితో ఏం చేసేదీ కూడా బహుశా తెలియదేమో. చేయికూడా చేసుకుంటాడు. ఎంత అసభ్యంగా తిట్టటానికీ వెనకాడడు. "ఇంట్లో నుంచి పోయి చావరాదా అనో, నీ బ్రతుకు నువు బ్రతకరాదా అనో అంటాడు. ఇంకా నీచంగా "అయినా నువ్వెందుకు చస్తావు! అందరిన్నీ చంపికానీ చావవు. ఈ ఇంటికి నువ్వు ఒక శని గ్రహం" ఇలాటి గుండెలో కత్తి దింపే మాటలకి అంతం వుండదు. అలాటి మాటలకి ఎవరయినా ఏం సమాధానం చెప్పగలరు? ఏం చేయాలో, శ్రీహరితో అసలు ఎలా మాట్లాడాలో, ఏం మాట్లాడితే ఏ రకంగా వస్తుందో వనితకు అర్థం కాలేదు. ఇంత పెద్ద చదువులు చదివి, విదేశాలు తిరిగి కూడా మనుషులు ఇలా పుల్లవిరుపుగా కట్టుకున్న భార్యని అనగలరా? అని ఆశ్చర్యపోతుంది.

తన తండ్రి చనిపోయి కొన్ని సంవత్సరాలయినా ఆయన ప్రేమను ఎంత మర్చిపోవాలన్నా మరువలేకపోతోంది. వనిత తరచుగా తండ్రిని గురించికలవరించుతుందని శ్రీహరి చాలా చిరాకుపడతూ వుంటాడు. దానికి ఏం చేయాలో వనితకు అర్థం కాదు.

పది సంవత్సరాలనాడు శ్రీహరిని వివాహం చేసుకుని విదేశాలకు వచ్చింది. ఒక్కసారిగా స్వదేశాన్ని, బంధువులందరిన్నీ వదిలి రావటం అంటే ఎంతో బాధగా బెంగగా అనిపించినా, సర్వస్వం



తనకు శ్రీహరే కదా అన్న భరోసాతో తన ఇల్లు అనే ఉత్సాహంతో అడుగు పెట్టింది. ఏదీ ఆ సంతోషం? ఏదీ ఆశించిన ప్రేమ? శ్రీహరి ఎక్కువగా మాట్లాడే మనిషి కాదు. దానికి తోడు ఏ మాత్రం సరదా లేదు. నవ్వు ముఖం వుండదు. సరాగాలసలేలేవు. ఎందుకు కట్టుకున్నాన్రా. ఎందుకొచ్చింది ఈ భార్యా పిల్లలు-ఖర్మ! నెత్తిమీద ఎవరో ఈ గుదిబండ పెట్టారన్నట్లుగా ఎప్పుడూ ఆలోచిస్తూంటాడు. ఆ ఆలోచనలు ఎంత వింతయినవో తనకు తెలుసు. అబ్బా! తను ఒక్కడే అయితే ఎంత దర్జాగా తన సంపాదన అనుభవించేవాడు! మహారాజులా అరడజను మంది సర్వెంట్లతో తన ఇష్టానుకూలంగా నలుగురిలో డాబుగా కోటీశ్వరుడిగా బ్రతికేవాడ్నికదా? ఎంత అద్భుతంగా వుండేది జీవితం! ఇప్పుడు మరి కట్టుకున్నదేం సంపాదించటంలేదు. ఇద్దరు పిల్లలు. సంపాదన వకడిది-తినేవాళ్లు నలుగురు. ఎవరో బయట అమ్మకన్న పిల్లని పెళ్ళి చేసుకుని ఇంత దూరానికి తీసుకువచ్చి నెత్తిమీద బండ పెట్టినట్లుగా పోషించాలి.

"ఈవిడకు ఇవన్నీ చేయటానికి తను ఏమన్నా రుణపడివున్నాడా? ఎందుకు చెయ్యాలి? అసలు తను ఏంటాకీ వున్నాడని చెయ్యాలి?" ఇలా ఆలోచించుకుంటూ టెలివిజన్ చూస్తూ పుస్తకాలు ముందర వేసుకూర్చుంటాడు. అతనికి మాట్లాడటం అలవాటులేదు. పిల్లలు అల్లరి చేస్తే ఎంతో చిరాకు. భార్య భయపడుతూనే ఏమైనా చనువుగా మాట్లాడాలని ప్రయత్నించేస్తే వెంటనే కోపం తెచ్చుకొని ఒకటికి ఒకటి అర్థం చేసుకుని కేకలు మొదలుపెడతాడు.

మరి ప్రపంచంలో ప్రతి వాళ్ళు ఇలాగే అనుకుంటే ఆనందానికి అర్థమేమిటి? భార్యాభర్తల మధ్య వుండాల్సిందేమిటి? అసలు మనిషికీ మనిషికీ మధ్య కావలసినదేమిటి? ఆలోచనల్లో తేలిపోతూ అలానే కూర్చుంది, వనిత. ఇలా ఈ జీవితం ఎన్నాళ్ళు గడపాలి? ప్రతి నిమిషం జీవితం నిస్సారంగా బరువుగా కనిపిస్తోంది. చిన్నప్పుడు పెళ్ళికాక ముందు గలగలా ఎప్పుడూ మాట్లాడేది. అందరూ 'వసపిట్ట నోటికి మూత వుండదు' అని నవ్వేవారు. శ్రీహరి దగ్గరికి వచ్చాక మొదట్లో ఆయన స్వభావం గ్రహించక పిచ్చాపాటీ వాగేది. రాను రానూ శ్రీహరికి ఎక్కువగా మాట్లాడే అలవాటు లేదని గ్రహించి తాను కూడా మాట్లాడ్డం తగ్గించి తగ్గించి. అసలు సాంతం మూగదయింది.

డోర్ బెల్లు మోగింది. ఉలికిపడి లేచి తలుపు తీసింది. పిల్లలు వచ్చేసారు. "ప్రొద్దుటి నుంచీ టైం తెలియకుండా కూర్చుండిపోయాను- అనుకుంటూ కదిలింది వనిత. ఒక్కసారిగా ఆకలి వేసినట్లు అయింది కాని. తినాలని లేదు. అయితే పని చూసుకోవాలి కదా- తినక తప్పదు కదా! గబగబా లేచి పిల్లలకి టిఫిన్ చేసిపెట్టి మాల్ట్ ఇచ్చి వంట చూద్దామని అనుకొనే

# ఓట్ల పండుగ

పండుగలు మనకి అనేకం వున్నాయి. అవి వస్తూ వుంటాయి. పోతూ వుంటాయి. అవి మనం ఎలా గడిపామో ఎవరూ పట్టించుకోరు. కాని రాష్ట్రానికి, దేశానికి సంబంధించే ఏకైక పండుగ ఓట్ల పండుగమటుకు అత్యంత ఆర్భాటంగా, అమితోత్సాహంగా, కొండొకచోట బలుల సంతర్పణతో మహా ఉత్కంఠగా సాగుతూ వుంటుంది. చిన్నాపెద్దా, పిల్లాపాప అంతా మహదానందంగా పాల్గొంటూ వుంటారు. ఎనభైఏళ్ళ, తొంభైఏళ్ళ వృద్ధులు, ఇంకా వికలాంగులు ఇలాంటి వారంతా ఓటింగ్‌లో పాల్గొంటే పేపర్లలో ప్రముఖంగా ప్రచురిస్తూ వుంటారు.

తిమ్మని బ్రహ్మి, బ్రహ్మిని తిమ్మి చేసేశక్తి రాజకీయ రంగానికి వుందంటే ప్రధాన సూత్రధారులు ఓటర్లే. ఇందులో అభిమానం ఓవర్ డోసుగా పుచ్చుకున్న వారుంటారు. వారు చేరి అసలు ఓటర్లు రాకుండానే వారి పేరుతో తమ అభిమాన పార్టీకి వేసేసి వస్తారు. తీరా వేద్దామని పోతే ఓటు వేసేశారండీ అంటూ మంద హాస వదనారవిందంతో అటినించి జవాబిస్తారు ఆఫీసరుగారు. "పోస్లే ఎవరో ఒకరు వేశారుగా బీరుపోకుండా" అని సరిపెట్టుకుని ఇల్లు చేరతాము. ఇంకొంగరి తల్లులకి స్వతంత్రంగా ఓటువేసే శక్తి వుండదు. సామాన్యంగా ఆ యింటి పెద్ద ఏ పార్టీ అయితే ఆ పార్టీకే ఓటువేస్తారు అంతా. ఇకపోతే పుత్ర ప్రేమ వరద కృష్ణవేణిలా పొంగే తల్లులు పిల్లలు ఏ పార్టీ అని మారాం చేస్తే దానికే



వేసి తమకన్న ప్రేమని చాటుకుంటారు. ఈ విధంగా ఓటు దాని విలువ అనే మాటలకి అర్థం పోయింది.

స్వతంత్రంగా ఆలోచించి సరియైన ప్రజాప్రతినిధిని ఎన్నుకోలేని గందరగోళంలో పడిపోతున్నది ఆడవారే. అసలు జనాభాలో ఆడవారు, ఆడ ఓటర్లు ఎక్కువ. కనుక వారు దేనివైపు గాలి మళ్ళిస్తే అదే గెలిచితీరుతుంది. ఈ విషయంలోనైనా ఆడవాళ్ళ డామినేషన్ని మగ మహారాజులు గుర్తించితీరాలి. అందుకే ఆడవాళ్ళని కూడ గట్టగలిగే పార్టీ పతాకం గగన వీధిలో రెపరెపలాడుతుంది. వారికి రవ్వంత ఆగ్రహం వచ్చినా కరుణించిన అంబ క్రోధం చూపించడం కూడా సబబేనని తెలుసుకోవాలి.

దేశంలో మత కలహాలు, పొంచివున్న యుద్ధ ప్రమాదాలు అంటూ చెప్పేవి ఎవరో చదువుకున్న ఆడవాళ్ళో, కాస్త పేపరు చదివేవాళ్ళో అర్థం చేసుకోవాలే తప్ప సామాన్యజనాలకి అర్థంఅవుతాయా? వాళ్ళకి అర్థం అయ్యే విధంగా చెప్పగలగడం (అది నిజమైనా అబద్ధమైనా) ఓ జనాకర్షణ పద్ధతి సాధించిన ప్రగతిని తామింతవరకూ పొందుతున్న సౌకర్యాలని బేరీజు వేసుకుంటూ, మంచి చెడ్డలను స్వతంత్రంగా ఆలోచించుకుంటూ దాని కోసం ఓ అరగంటైనా లోతుగా తరచిచూసుకుని నిండు మనసుతో వేసిన ఓటు మాత్రమే పవిత్రమైన ఓటు. ఓటును సద్వినియోగం చేయడం పౌరుల కర్తవ్యం.

—జొన్నలగడ్డ లలితాదేవి

---

సరికి శ్రీహరి రానే వచ్చాడు. ఏదయినా పలకరిస్తాడని ఎంతో ఆశగా చూసింది. ఇంట్లో ఎవరూ లేనట్లుగా ఏం మాట్లాడకుండా బ్రీఫ్‌కేసు అలా పారేసి పోస్టు చూసుకుని పిల్లల్ని పలకరించి, స్నానంచేసి వచ్చి టెలివిజన్ ముందు కూర్చున్నాడు. ప్రక్కన వచ్చి కాసేపు కూర్చుంది. శ్రీహరి ఆవిడ వునికినే గమనించనట్లు వుండిపోయాడు. చిన్నబుచ్చుకున్న వనిత వంటింట్లోకి వెళ్ళిపోయింది.

పిల్లల స్నానాలు, అందరి భోజనాలు అయ్యాయి. పిల్లల స్కూలు వర్కు చెక్ చేశాడు శ్రీహరి. అది మాత్రం చేస్తాడు. ఎనిమిది గంటలైంది. పిల్లలు నిద్రలో పడ్డారు. శ్రీహరి అలానే టి.వి. ముందర కూర్చున్నాడు. ఏనాడూ తనను దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా మాట్లాడలేదు. మాట్లాడడని తెలిసి కూడా పిచ్చి భ్రమతో ఎందుకిలా ఎదురుచూడ్డం? మనసు చంపుకుని ఎంతో క్షోభపడుతూ వనిత మంచంపై వాలింది.

మనసు విలవిల్లాడుతోంది. "ఆ మనిషితో ఎలా మాట్లాడాలో? ఎలా సంతోషపెట్టాలో ఆయనకు అన్నీ వున్నా అసంతృప్తికి కారణం ఏమిటో తనకు అర్థంకానిది. తను ఏం చేయగలదు' నా అని చెప్పుకోటానికి తనకిక్కడ ఎవ్వరూ లేరు. వున్నది తన జీవన సర్వస్వం శ్రీహరి! కష్టం, సుఖం అతనితో పంచుకుందామని ఎంతో ఆశ! కాని ఆయనతో మాట్లాడటానికే వెనుకాడుతుంది. శ్రీహరికి ఉన్న సమస్యలు పంచుకుందాము అని ఎంతో పిచ్చి కోరిక తనకు కాని, తనే అతనికి సమస్య అని అర్థమవుతోంది. భార్య నా మనిషి, నాస్వంత మనిషి! నన్ను అన్ని విధాలా నమ్మి అందరినీ వదిలి వచ్చింది. నేనే తనకు సర్వస్వం అని శ్రీహరి ఎప్పుడు అనుకుంటాడు!" వనిత కళ్ళు వర్షాకాలపు బావులయ్యాయి.

వనిత ఎప్పుడో నిద్రలోకి జారినట్లుంది. మంచంకదిలి మెలకువ వచ్చింది. శ్రీహరి పడుకున్నట్లున్నాడు. ఎన్నడూ శ్రీహరి తన బాధను గుర్తించలేదు. కన్నీళ్ళు తుడవలేదు. మృదువుగా "ఎందుకు బాధ పడతావు? నాకు చెప్పు" అని అడగలేదు. మగవాడి మనస్తత్వమే అంత? అలాటి మాటలు బయట అనగలడు కాని భార్యతో అనాలంటే నామర్దా కాబోలు. పరాయిస్త్రీ వంపుసొంపులు బాగానే ఆకర్షిస్తాయి. భార్య ఏం కట్టుకుందో ఎలా వుందో, ఏమనుకుంటోందో రవ్వంత కూడా అజ వుండదేం? వనిత తల విదిలించింది.

శ్రీహరి తనని దగ్గరకు తీసుకుంటాడని ఆశపడింది. కాని ఆ మనిషిలో కదలికలేదు. పక్కన ఎవరో వున్నారనే ధ్యాసకూడా లేదు. గట్టిగా శ్రీహరిని ముద్దు పెట్టుకుని గుండెలమీద తలపెట్టుకుని ఏడ్వాలనిపించింది. కాని కన్నీరు తుడవడు అని తెలుసు. తన దగ్గరకు వెళ్ళి భుజాలచుట్టూ చేతులువేసి ముద్దుపెట్టుకున్నా మనిషి అలానే కదలిక లేకుండా వుంటాడు. సరి కదా విసుక్కుంటాడు.

అందరికీ వున్నట్లు తనకూ మనసు అనేది వుంది. సరదా వున్నది. కాని ఎన్నివున్నా ఎన్ని చదివినా, ఎన్ని ఉద్యోగాలు చేసినా డాక్టరయినా, ఇంజనీరు అయినా, విదేశాలు ఎన్ని తిరిగినా ఆడది ఆడదిగానే వుండిపోతోంది. సమాజం మారింది– దేశం మారింది. అనుకుంటాం. ఏదీ? ఎక్కడ?? మారింది??? కట్టుకున్న భార్యగా తనని ఆదరించనప్పుడు, గుర్తించి గౌరవించనప్పుడు ఏ బలహీనత తనని యింకా ఇక్కడ యితనితో కట్టి వడేస్తోంది? ఆమె కన్నీళ్ళు, నిట్టూర్పులు ఆ రాత్రిని చెరిసగమూ పంచుకున్నాయి.